JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 17-04-2026

Medchal - Malkajgiri | Friday 17-04-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 320

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 320 | Pages : 8 | ₹: 5







## డీలిమిటేషన్‌పై అనుమానాలు

- కేంద్రంపై ప్రియాంక గాంధీ ప్రశ్నల వర్షం

**మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు తీరుపై కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ సంధించిన ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేదికగా ఆమె కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఈ బిల్లులోని చిక్కుముడులను ప్రశ్నించారు.**

**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 :**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.




## సీట్ల సంఖ్యపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి

**మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, 2029 వరకు జరిగే అన్ని ఎన్నికలు పాత పద్ధతిలోనే జరుగుతాయని క్లారిటీ ఇచ్చారు. కాబట్టి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అఖిలేష్ యాదవ్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన గెలుస్తారా లేదా అనేది వేరే విషయమని, కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని షా అన్నారు. అధికారాన్ని నిలుపుకోవడానికే ఈ బిల్లును ప్రవేశపెట్టారని కొందరు అంటున్నారని, అయితే అలా చెబుతున్న వారికే తమ అధికారాల గురించి తనకంటే బాగా తెలుసని ఆయన అన్నారు.**

## ఈ బిల్లు ఏ రాష్ట్రానికీ వ్యతిరేకం కాదు

- ఎవరికీ అన్యాయం చేయదు
- ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు
- మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం
- బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు
- బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి
- మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 :**

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే శక్తులను దేశంలోని మహిళలు ఎన్నటికీ క్షమించరని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎవరైతే ఈ బిల్లును అడ్డుకుంటారో, వారు సుదీర్ఘకాలం పాటు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని ఆయన హెచ్చరించారు. గతంలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే ఏ విషయంలోనైనా అడ్డుపడిన ఏ ఒక్కరినీ మహిళలు

...మిగతాది 2 లో




## క్రీడాకారులు రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తాం

- రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం
- వచ్చే ఏడాది కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 8వ ఎడిషన్ పోటీల విజేతలకు చెక్‌లు, ట్రోఫీలను హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో సమగ్ర క్రీడా పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని, వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ కప్ స్ఫూర్తితో వచ్చే ఏడాది కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు.

## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలి

- స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియ
- ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది



**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 16 :**

రాష్ట్రంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన స్వీయ జన గణన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్

...మిగతాది 2 లో

## వ్యూహకర్తగా మారిన తెలంగాణ సీఎం

- నేషనల్ పాలిటిక్స్‌లో 'రేవంత్ మార్క్'
- కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించే వ్యూహకర్త
- తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అంశం ఉత్తరాది-దక్షిణాది రాష్ట్రాల మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించే ప్రమాదం ఉంది

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయ యవనికపై ఉవ్వెత్తున ఎగసిన కెరటం రేవంత్ రెడ్డి. ఇప్పుడు ఆ కెరటం కేవలం గండిపేట పరిధిలోనే ఆగకుండా, యమునా తీరం వరకు తన ప్రభావాన్ని చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఒక 'నేషనల్ బ్రాండ్'గా అవతరించారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు కాదు.. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించే వ్యూహకర్తగా అవతరిస్తున్నారు. ఆయన అడుగులు, ఆయన వ్యాఖ్యలు, ఆయన ప్రతిపాదనలు ఇవన్నీ ఇప్పుడు నేరుగా జాతీయ రాజకీయ చర్చను ప్రభావితం చేస్తున్నాయి. గత రెండేళ్లలో ఆయన ప్రదర్శించిన దూకుడు,

...మిగతాది 2 లో

2 ట్రంప్ ఇంట రచ్చ మొదలు

3 పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

5 ఇండస్ట్రీలో అందాల అప్సరస..

మొదటిపేజీ తరువాయి

## డీలిమిటేషన్‌పై అనుమానాలు

మహిళా సాధికారత పేరిట ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లు, వాస్తవానికి అమలుకు నోచుకోని ఎన్నికల గారడీగా ఆమె అభివర్ణించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన, జనాభా లెక్కల అంశాలను ముడిపెట్టడం ద్వారా మహిళలకు రావాల్సిన న్యాయాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే ఎందుకు అమలు చేయలేరని ప్రియాంక ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేయడానికి ప్రయత్నించడం అర్థరహితమని, దీనివల్ల ఓబీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

అస్సాంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనను ప్రస్తావిస్తూ, సరిహద్దులను ఏకపక్షంగా నిర్ణయించారని ఆమె మండిపడ్డారు. పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచాలనే ఆలోచన ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన స్పష్టమైన రోడ్‌మ్యాప్ బిల్లులో లేకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. పార్లమెంటులో రాహుల్ గాంధీని అధికార పక్షం తరచుగా ఎగతాళి చేస్తుందని, కానీ ఆయన ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు పూర్తి చిత్తశుద్ధితో ఉంటారని ప్రియాంక పేర్కొన్నారు. ప్రతిపక్షం మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అయితే దాని అమలులో ఉన్న పారదర్శకతను, కాలయాపనను మాత్రమే ప్రశ్నిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి, మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది బీజేపీకి కేవలం "అధికారాన్ని నిలుపుకునే ఒక రాజకీయ ఎత్తుగడ" గానే కనిపిస్తోందని ప్రియాంక గాంధీ తన ప్రసంగం ద్వారా కుండబద్దలు కొట్టారు. మహిళల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఓబీసీ రిజర్వేషన్లతో కూడిన మహిళా కోటాను సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## సీట్ల సంఖ్యపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి

ప్రభుత్వానికి కుల గణన నిర్వహించడం ఇష్టం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోం మంత్రి కొట్టిపారేశారు. "ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని ప్రభుత్వ మంత్రివర్గం కుల గణన నిర్వహించాలని నిర్ణయించింది, తదుపరి గణన నిర్వహించడానికి షెడ్యూల్ చేయడం జరిగింది. ప్రస్తుతం అడుగుతున్న ప్రశ్నలలో కులం ప్రస్తావన లేదనే అపోహ వ్యాప్తి చెందుతోంది. ఈ గణన రెండు భాగాలుగా నిర్వహించడం జరుగుతుంది. మొదట, అన్ని ఇళ్లను జాబితా చేస్తారు, ఆపై ఆ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను జాబితా చేస్తారు" అని అమిత్ షా లోక్‌సభలో స్పష్టం చేశారు. డీలిమిటేషన్ కమిషన్ గురించి ప్రస్తావిస్తూ, డీలిమిటేషన్ కమిషన్‌లో మేము ఎలాంటి మార్పులూ చేయలేదని తెలిపారు. కేవలం డీలిమిటేషన్ కమిషన్ చట్టాన్ని యథాతథంగా పునరావృతం చేశాము. ఒకవేళ ఇందులో మార్పులు చేసి ఉంటే, మేము మాత్రం అలా చేయమని అమిత్ షా తెలిపారు. డీలిమిటేషన్ కమిషన్ నివేదికను పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించినప్పుడు మాత్రమే అమలు చేస్తారు. ఇది 2029కి ముందే జరిగే విషయం కాదు, 2029 వరకు జరిగే ఎన్నికలు కూడా పాత స్థానాల్లోనే జరుగుతాయి. పాత పద్ధతిలో ఎన్నికలు జరిగినా అఖిలేష్ యాదవ్‌కు భయపడాల్సిన పనిలేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చకు స్పందిస్తూ, దానిపై గందరగోళం సృష్టిస్తున్నారని అమిత్ షా అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చకు స్పందిస్తూ, ఈ బిల్లు వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని షా అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యలో ఎలాంటి తగ్గుదల ఉండదని ఆయన తెలిపారు. తెలంగాణలో సీట్లు 17 నుంచి 26కు, కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో లోక్‌సభ సీట్లు 39 నుంచి 59కి పెరుగుతాయని ఆయన చెప్పారు.

## క్రీడాకారులు రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తాం

ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ గులాబీ శ్రేణులను, కాకతీయ క్రికెట్ అకాడమీ సభ్యులను అభినందించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత 8 ఏండ్లుగా కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని పేద క్రీడాకారులకు చేయూతనందిస్తున్నామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను, టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన కాకతీయ క్రికెట్ అకాడమీ బృందాన్ని అభినందించారు.

**విజేతలకు చెక్‌లు, ట్రోఫీల ప్రదానం**

కేసీఆర్ క్రికెట్ కప్ 8వ ఎడిషన్ పోటీల్లో టోర్నీ విన్నర్‌గా నిలిచిన 51వ డివిజన్ జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన 49వ డివిజన్ జట్టుకు కేటీఆర్ గారి చేతుల మీదుగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. డిపార్ట్మెంట్ క్రికెట్ విభాగంలో విన్నర్‌గా నిలిచిన అంజలి కిడ్నీ కేర్ సెంటర్ హాస్పిటల్ జట్టుకు, రన్నర్‌అప్‌గా నిలిచిన సంకీర్తన హాస్పిటల్ జట్టుకు కూడా ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ క్రికెట్ అకాడమీ (KCA) ఫౌండర్ చైర్మన్ ఫారుక్ అలీ, కేసిఏ సభ్యులు మాజీద్, వీరు, సిరాజ్, రాజేష్, రాంబాబు, 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు, ప్రెసిడెంట్ ఫిరోజ్, 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మూటిక రాజు, యాదగిరి, పులి రజనీకాంత్, జోరిక రమేష్, నయీముద్దీన్, ఇమ్మిడి రాజు, దువ్వ కనకరాజు, ఇస్మాయిల్, కేశోజు ప్రణయ్, చిన్నా, రాంమూర్తి, రాకేష్ యాదవ్, వినీల్ రావు తదితర డివిజన్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలి

కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఇవాళ ప్రారంభమైంది. se.census.gov.in వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30 తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు.

మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపోందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ మొదలవుతుందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇండ్ల గణన(హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ట్రంప్ ఇంట రచ్చ మొదలు

> కొన్ని రోజులుగా సాగిన యుద్ధం తర్వాత ఏప్రిల్ 11న పాకిస్థాన్లోని ఇస్లామాబాదులో ఇరాన్, అమెరికా నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అయితే ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఆసియా దేశాలకు కీలక రవాణా మార్గం అయిన హర్మోజ్ జల సంధిని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించాడు.అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపారు.



అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచీ ఆయన పట్టిందల్లా వివాదమే అవుతున్నది. ఇంటాబయటా ఆయన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. 'అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూ అగ్రరాజ్యం పగ్గాలు అందుకున్న ట్రంప్ 'అమెరికాను గ్రేట్ చేయకపోయినా ఫర్వాలేదు, ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలుకుబడి తగ్గించకపోతే చాలు!' అనే పరిస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు ఇన్నాళ్లు శత్రువులకు మాత్రమే నచ్చలేదు. కానీ ఇప్పుడు సొంత దేశంలోని వారికి కూడా ఇష్టం లేదని తెలుస్తోంది. ఆసియా దేశాలకు చమురు సరఫరా కోసం కీలకంగా ఉన్న హర్మోజ్ జల సంధిని దిగ్బంధం చేస్తున్నట్లు ఇటీవల ట్రంపు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయం పై కొన్ని మిత్ర దేశాలతో సహా అమెరికా సైన్యం కూడా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సైన్యం ఎందుకు వ్యతిరేకిస్తుంది? ట్రంప్ హర్మోజ్ దిగ్బంధంపై మిత్ర దేశాలు ఏమంటున్నాయి?ఇరాన్ఇజ్రాయిల్ మధ్య రగిలిన చిచ్చుతో అమెరికా ఎంట్రీ ఇచ్చి యుద్ధ వాతావరణన్ని నెలకొల్పింది. ఇప్పటికే ఇరాన్ పై ఎన్నో రకాల దాడులు చేసిన అమెరికా ఆ తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్ ను అంతం చేసిన విషయం తెలిసిందే. అయితే యురేనియం పై ఆధిపత్యం తమది ఉండాలన్న అమెరికా కు ఇరాన్ వ్యతిరేకంగా నిలుస్తూ గట్టి పోరాటాన్ని చేస్తోంది. కొన్ని రోజులుగా సాగిన యుద్ధం తర్వాత ఏప్రిల్ 11న పాకిస్థాన్లోని ఇస్లామాబాదులో ఇరాన్, అమెరికా నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అయితే ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఆసియా దేశాలకు కీలక రవాణా మార్గం అయిన హర్మోజ్ జల సంధిని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించాడు.అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపారు.ఆ తర్వాత ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధానికి దిగారు. మిత్రులు, శత్రువులన్న తేడా లేకుండా అందరిపై భారీగా టారిఫ్‌లు విధించారు. వీటిని అమెరికా ఫెడరల్ కోర్టు కొట్టేయడంతో అమెరికా అధ్యక్షుడికి సొంత దేశంలో చుక్కెదురైంది. ఆ తర్వాత డ్రగ్ మాఫియాను నడుపుతున్నారన్న ఆరోపణలపై ఏకంగా వెనెజువెలా దేశాధినేతను రాత్రికిరాత్రి అరెస్టు చేశారు. అనంతరం పశ్చియాసియాలో పోరుకు ఆజ్యం పోశారుఇరాన్‌ను రెండు వారాల్లోపు అదుపులోకి తీసుకుంటానని భావించిన ట్రంప్ ఎంతకీ పైచెయ్యి సాధించకపోవడం, రోజూ వేల కోట్ల రూపాయల నష్టం వస్తుండటంతో ఐదు రోజుల విరామాన్ని ప్రకటించారు. ఆ తర్వాత విజయం తమదేనని స్వయంగా ప్రకటించుకొని శాంతి చర్చలకు మొగ్గుచూపారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై యుద్ధం చేయాలన్న ట్రంప్ నిర్ణయంపై సొంత దేశంలోనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పైకి వేరే కారణాలు చెప్తున్నప్పటికీ యుద్ధం వద్దని వారించినందుకే అటార్నీ జనరల్ పామ్ బొండిని, అంతకుముందు హోంల్యాండ్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్టీ నోయిమ్‌ను పదవి నుంచి తప్పించారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. అంతేకాదు, ఇరాన్ యుద్ధాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్న ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చివరికి శాంతి చర్చలకు నాయకత్వం వహించాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఎడతెగని యుద్ధం వల్ల అమెరికాకు భారీగా నష్టం వాటిల్లుతున్నదని అమెరికన్లు విమర్శిస్తున్నారు. 'నో కింగ్స్' నిరసనలు వెల్లువెత్తిన విషయం విదితమే. 54 శాతం మంది అమెరికన్లు ఈ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఇటీవల ఇప్సాస్ రాయిటర్స్ సర్వేలో వెల్లడవడం అందుకు నిదర్శనం. 24 శాతం ట్రంప్ చర్యను సమర్థించగా, 22 శాతం దీనిపై స్పందించడానికీ విముఖత చూపారట. అధికార రిపబ్లికన్ పార్టీలోనూ 46 శాతం మంది ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని తేలడం గమనార్హం.రాన్ ఈ జలసంధి పై తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. కొన్ని దేశాలకు చెందిన నౌకలను వెళ్లకుండా ఆపుతోంది. ఆయా దేశాలు టోల్ ఫీజు కడితేనే విడిచిపెడుతోంది. అయితే భారత్ తో సహా కొన్ని మిత్ర దేశాలకు ఇరాన్ ఎలాంటి ఫీజు లేకుండా నౌకలను విడిచిపెడుతోంది. ఈ సమయంలో ట్రంప్ ఎలాంటి నౌకలు వెళ్లకుండా చేస్తామని.. పూర్తిగా దిగ్బంధం చేసినట్లు చెప్పాడు. అయితే ఈ నిర్ణయం పై సొంత దేశ సైనిక అధికారులు వ్యతిరేకత తెలుపుతున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఒక సమస్య తొలగి పోవాలంటే పరిష్కారం గురించి ఆలోచించాలి. కానీ ట్రంప్ కొత్త సమస్యను సృష్టించడంతో ప్రపంచం అల్లకల్లోలంగా మారబోతుంది. ఇప్పటికే ఇరాన్ ను అమెరికా ఎన్నో రకాలుగా దాడులు చేసి ముప్పు తిప్పలు పెడుతున్నా.. ఎలాంటి భయాందోళన చెందడం లేదు. కానీ ఇప్పుడు ట్రంపు తీసుకునే నిర్ణయంతో మిత్రదేశాలు కూడా వ్యతిరేకంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.కొన్ని వర్గాల వారి వస్తున్న సమాచారం మేరకు గల్ఫ్ దేశాలైన కువైట్ వంటివి అమెరికాకు మిత్ర దేశంగా ఉన్నా కూడా.. ట్రంప్ తీసుకునే నిర్ణయాలపై వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో నేరుగా ఇరాన్తో చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. ఇలా అమెరికాకు మిత్ర దేశాలుగా ఉన్నవి.. నేరుగా ఇరాన్తో చర్చలు జరిపి సఫలం అయితే అప్పుడు అమెరికా ఒంటరిగా మారే అవకాశం ఉంది. మరోవైపు అమెరికాలోని డాలర్ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం కూడా ఉందని తెలుస్తోంది.ఇది ఇలా ఉండగా హర్మోజ్ జలసంధిని తాము దిగ్బంధం చేశామని చెబుతున్నా కూడా.. అమెరికన్ సైనిక బలగాలు ఇప్పటివరకు ఈ జల సంధి కి చేరుకోలేదన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్తో రెండో విడత చర్చలు ఉన్నట్లు ట్రంపు ప్రకటించడంతో.. అమెరికన్ సైనికులకు అయోమయంగా మారినట్లు తెలుస్తోంది. సొంత ప్రజలే వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఇకపై అయినా ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారేమో వేచిచూడాలి.

---

## వ్యూహకర్తగా మారిన తెలంగాణ సీఎం

వాక్చాతుర్యం, ఆలోచనలో స్పష్టత, నాయకత్వ శైలి, రాజకీయ టైమింగ్ అన్నీ కలిసి అయ్యి ఆయనను కాంగ్రెస్‌లో మాస్టర్ మైండ్‌గా నిలబెట్టాయి. కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఢిల్లీ నుంచి ఆదేశాలు రాష్ట్రాలకు అందుతాయి. కానీ, ఇప్పుడు సీన్ మారింది. హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఒక ఆలోచన, ఒక నినాదం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేస్తోంది. ఆ మార్పుకు కేరాఫ్ అడ్రస్ అనుముల రేవంత్ రెడ్డి. కేవలం తెలంగాణ ముఖ్యమంత్రిగానే కాకుండా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఒక శక్తివంతమైన వ్యూహకర్తగా, అజెండా సెట్టర్‌గా ఆయన ఎదుగుతున్న తీరు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజకీయాల్లో ప్రత్యర్థి వేసే ఎత్తులకు సమాధానం చెప్పడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి తన అజెండాపై మాట్లాడేలా చేయడం మరో ఎత్తు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సరిగ్గా ఇదే చేశారు. భారతీయ జనతా పార్టీ 400 సీట్ల నినాదం వెనుక రాజ్యాంగ మార్పు కుట్ర ఉందనే అంశాన్ని ఆయన బలంగా తెరపైకి తెచ్చారు. ఈ ఒక్క పాయింట్ దేశవ్యాప్త చర్చకు దారితీసింది, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దీనిపై వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిస్పందన రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు కాంగ్రెస్‌ను మళ్లించడంలో రేవంత్ రెడ్డి విజయం సాధించారు. విపక్షాల ఐక్యతలో రేవంత్ రెడ్డి పాత్ర కేవలం మాటలకే పరిమితం కాలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించి, విభిన్న భావజాలం ఉన్న విపక్ష నేతలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ ఆయన డిప్లొమాటిక్ స్కిల్స్‌కు నిదర్శనం. ఇది ఆయనకు జాతీయ స్థాయి నేతలతో ఉన్న సత్సంబంధాలను, సమన్వయ కర్తగా ఆయనకున్న సామర్థ్యాన్ని చాటిచెప్పింది. తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అంశం ఉత్తరాదిదక్షిణాది రాష్ట్రాల మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించే ప్రమాదం ఉంది. ఇలాంటి సున్నితమైన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' పార్టీ హైకమాండ్‌ను అమితంగా ఆకట్టుకుంది. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సీట్ల కేటాయింపు ఎలా ఉండాలనే దానిపై ఆయన ఇచ్చిన క్లారిటీ, ఆయనలోని థింక్ ట్యాంక్‌ను బయటపెట్టింది. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేల తర్వాత కాంగ్రెస్ శ్రేణుల్లో అత్యంత క్రేజ్ ఉన్న నాయకుడిగా రేవంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. కేరళ నుంచి మహారాష్ట్ర వరకు ఆయన సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే, ఆయన ఇప్పుడు కేవలం ఒక ప్రాంతీయ నేత కాదు. స్థానిక సమస్యలను జాతీయ అంశాలతో ముడిపెట్టి, సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్పే ఆయన వాక్చాతుర్యం పార్టీకి పెద్ద ఆస్తిగా మారింది. రాజ్యాంగ పరిరక్షణ, ఫెడరలిజం, సామాజిక న్యాయం అనే మూడు స్తంభాల మీద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ నేరేటివ్‌ను నిర్మిస్తున్నారు. గ్రౌండ్ లెవల్ రాజకీయాల్లో ఎంత దూకుడుగా ఉంటారో, హైకమాండ్ గదుల్లో వ్యూహాల రచనలో అంతే నిశ్శబ్దంగా తన పని పూర్తి చేస్తారు. మునుపెన్నడూ లేని విధంగా ఒక దక్షిణాది ముఖ్యమంత్రి, ఏఐసీసీ విధాన నిర్ణయాల్లో ఇంతటి కీలక పాత్ర పోషించడం గమనార్హం. ఒకప్పుడు ఢిల్లీ కనుసన్నల్లో నడిచే నాయకులు ఉండేవారు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు ఢిల్లీకి దిశానిర్దేశం చేసే స్థాయికి ఎదిగారు. రేవంత్ రెడ్డి అనే బ్రాండ్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక నమ్మకం, ప్రత్యర్థులకు ఒక సవాల్!

## ఈ బిల్లు ఏ రాష్ట్రానికీ వ్యతిరేకం కాదు

వదిలిపెట్టలేదని ఆయన గుర్తు చేశారు131 రాజ్యాంగ సవరణ బిల్లును అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగా.. డీలిమిటేషన్ బిల్లును హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అంతకుముందు రాజ్యాంగ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సాగింది. బిల్లుపై చర్చించాలా వద్దా అనే దానిపై విపక్షాలు డివిజన్ కోరడంతో ఓటింగ్ జరిగింది. బిల్లుపై చర్చకు 207 మంది సభ్యులు మద్దతు తెలిపారు. బిల్లును వ్యతిరేకిస్తూ 126 మంది ఓటేశారు. ఓటింగ్ సమయంలో సభలో 333 మంది ఎంపీలు ఉన్నారు. మెజార్టీ సభ్యులు మద్దతు తెలపడంతో బిల్లు ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమమైంది. అనంతరం రాజ్యాంగ సవరణ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టారు. చర్చను ప్రారంభించిన న్యాయశాఖమంత్రి మేఘ్వాల్.. పార్లమెంటు చరిత్రలో లిఖించదగిన రోజు ఇది.. అని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి మోదీ సర్కార్ కట్టుబడి ఉంటుందన్నారు. 40 ఏళ్ల తర్వాత మోదీ నేతృత్వంలో మహిళా బిల్లు పాసైందని.. ఇప్పుడు అదే స్ఫూర్తితో చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయన్నారు. మహిళా రిజర్వేషన్లు అనేది ప్రభుత్వం ఇచ్చే బహుమతి కాదని, అది వారి హక్కు అని ఆ స్పష్టం చేశారు. సుమారు 2530 ఏళ్ల క్రితమే ఈ ఆలోచన వచ్చినా, అమలులో జరిగిన ఆలస్యాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఆనాడే దీనిని అమలు చేసి ఉంటే బాగుండేదని, అయితే ఇప్పుడు దీనిని ఒక పరిణతి చెందిన దశకు తీసుకువచ్చామని చెప్పారు. దశాబ్దాలుగా మహిళలకు దక్కాల్సిన ఈ గౌరవాన్ని ఆలస్యం చేసినందుకు, ఇప్పుడు దీనిని ఆమోదించడం ద్వారా ఆ తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం మదర్ ఆఫ్ డెమోక్రసీ అని ప్రధాని అభివర్ణించారు. కాలక్రమేణా అవసరాలకు అనుగుణంగా చట్టాలను మెరుగుపరచుకోవడమే ప్రజాస్వామ్య సౌందర్యమని ఆయన చెప్పారు. వేల ఏళ్ల మన ప్రజాస్వామ్య ప్రయాణంలో, సగం జనాభాకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఈ ప్రయాణానికి కొత్త కోణాన్ని అద్దే పవిత్ర అవకాశం ఈ సభకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నామన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఒకటేనని.. ఉత్తరాది, దక్షిణాది తేడాలు లేవన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనగానే కొంత మంది విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే తేడాలు లేవని అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు క్రెడిట్ తమకు అవసరం లేదని.. విపక్షాలకే ఇస్తామన్నారు. వారికి ప్రచారం చేయిస్తానన్నారు. పేపర్లలో ప్రకటన ఇస్తానని హామీ ఇస్తానన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది.బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ @2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్. రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం హైజాక్ చేస్తోందని ఆరోపించి వేణుగోపాల్.. 2024లో 33% రిజర్వేషన్‌ను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిల్లు పెట్టేందుకు ఇంత తొందర ఎందుకు అని ప్రశ్నించారు ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్. జనగణన చేస్తే కులగణన లెక్కలూ బయటకు వస్తాయని.. కుల రిజర్వేషన్లను తప్పించుకునేందుకే బిల్లు పెడుతున్నారు ఆరోపించారు.జనగణనతోపాటు కులగణన జరుగుతుందన్నారు అమిత్‌షా. కొంతమంది ముస్లిం మహిళల రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నారని అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడా లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ తన పార్టీ టికెట్లు మొత్తం ముస్లిం మహిళలకే ఇచ్చుకున్నా కూడా తమకు అభ్యంతరం లేదన్నారు..123 RP యాక్ట్‌కు ఈ బిల్లు వ్యతిరేకమన్నారు ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించింది డీఎంకే. ఇవి శాండ్‌విచ్ బిల్లులని విమర్శించారు ఆ పార్టీ ఎంపీ బాలు.. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా.. మూడు బిల్లులపై 12 గంటలపాటు చర్చ జరగనుంది. అవసరమైతే స్పీకర్ సమయాన్ని పొడిగించవచ్చు అని కేంద్రం పేర్కొంది.

**డీలిమిటేషన్ బిల్లుపై తమిళనాడులో నిరసనలు..**

డీలిమిటేషన్ బిల్లుపై తమిళనాడులో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని.. ఉత్తరాది రాష్ట్రాల లాభపడతాయని ఆరోపిస్తున్నారు. DMK ఆధ్వర్యంలో నల్ల దుస్తులతో... నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. నమక్కల్‌లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ నల్ల దుస్తులు ధరించి నల్ల జెండా ఎగరవేశారు. అంతేకాకుండా డీలిమిటేషన్ బిల్లు ప్రతిని కూడా దహనం చేసి వ్యతిరేకతను వ్యక్తం చేశారు. లోక్‌సభతో పాటు రాష్ట్రాల శాసనసభల స్థానాలను మార్చేందుకు ఉద్దేశించిన ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఈ బిల్లు తీరని నష్టం చేకూరుస్తుందని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు ఈ డీలిమిటేషన్ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆపబోమని స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఇక టీవీకే అధినేత విజయ్ కూడా డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించారు. ఈ బిల్లుతో తమిళనాడు రాష్ట్రం నష్టపోతుందన్నారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

■ తొర్రూరు ఆర్డీవో గణేష్

జయభేరి, తొర్రూరు, ఏప్రిల్16 :



పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ తెలిపారు. మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు హాజరైన సమావేశంలో వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమం, విద్యా రోడ్డు భద్రత, స్త్రీ, శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ నిర్వహణలో చేపట్టిన సమావేశంలో ఆర్డిఓ మాట్లాడారు.పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యచరణను చేపట్టిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, పారదర్శకతకు పెద్దపీటవేయాలన్నారు.ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమస్యలు లేని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష అధికార పక్షానికి కొమ్ము కాయకుండా గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మడిపల్లి సర్పంచ్ నలుగురి రామలింగం కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరి చేయూత అవసరమని సోమారం సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి కోరారు.కాగా తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరు కావడం, మిగతా కౌన్సిలర్లు తమకేమీ సంబంధం అన్నట్లు డుమ్మా కొట్టడం పట్ల సమావేశంలో చర్చించుకున్నారు. బాధ్యతగల కౌన్సిలర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల విమర్శలు ఎదురయ్యాయి.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి విజయ్ చందర్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్,మిషన్ భగీరథ ఈఈ సురేందర్, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్,ఎస్సై అంజమ్మ, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 16 :



తుర్కపల్లి మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడానికి సర్పంచులు అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మోతిలాల్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సభను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని శాఖల అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యను గుర్తించి స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేకూరాల చూడాలని అన్నారు. వేసవి కాలం దృశ్య గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుండాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు, మండల సమస్యల పరిష్కారానికి మండల సభలు ఉపయోగపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎస్సై తక్యుద్దీన్, పిహెచ్సి డాక్టర్ రుచిరారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మంజుషారాణి, ఏవో శ్రీ ఉమా, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ అనంతరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమ్ మునిసా, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీఎం రమణ, సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి, సోముల వెంకటేష్, రాజారాం నాయక్, కవిత, మంగితి, మోతీరామ్ నాయక్, సంతోష, కరుణాకర్, సుధాకర్, రజిని, సాయిలు, ధూప్ సింగ్ నాయక్ రజిత, లక్ష్మి, లావణ్య, రఘు, కమిలి, రాజశేఖర్, విజయ, సంతోష్ కుమార్, బద్దు నాయక్, సంతోష్ రెడ్డి, రేణుక, అనురాధ, సిద్ధులు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# ఎంపీ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు పైన మరోసారి పార్లమెంట్ సాక్షిగా విషం కక్కిన బీజేపీ, తెలంగాణ ఏర్పాటును భారత దేశం, పాకిస్థాన్ తో పోల్చిన ఎంపీ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ నేడు పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారతదేశం పాకిస్థాన్ ఏర్పాటు తో పోల్చడం నీచం, బీజేపీకి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడటం ఇష్టం లేదని అర్థం అవుతుంది అని ఆయన అన్నారు.రాజ్యాంగ పద్ధతిలో ఏర్పడిన రాష్ట్ర పాకిస్థాన్ ఏర్పాటు తో పోల్చడం ఇంత దారుణం మరొకటి ఉండదు, ఇన్ని సంవత్సరాలు తెలంగాణ పైన కపట ప్రేమ ఎందుకు చూపెడుతుంది అనేది పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ మాటలతో తేటతెల్లం అయ్యింది అని ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ఎంత అభివృద్ధి చెందినదో, దాంట్లో కేంద్రం ఎటువంటి సాయం చేయకపోనికి రావాల్సిన నిధులు విడుదల చేయకపోడానికి కారణం అర్థం అవుతుంది, కాళేశ్వరం ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించకపోవడం కూడా అందుకేనా అనిపిస్తుంది అని ఆయన అన్నారు.మన రాష్ట్రం నుండి 8 మంది ఎంపీ లు ఉండి కూడా ఒక ప్రాజెక్ట్ తేకపోవడం వెంక బీజేపీ సవితి తల్లి ప్రేమ కనిపిస్తుంది ఆయన అన్నారు.రాష్ట్రం నుండి ఒక కేంద్ర మంత్రి, మరియు కేంద్ర సహాయ మంత్రి ఉండి కూడా తెలంగాణ విభజనను పైక్స్థాన్ విభజన తో పోల్చడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు.స్వర్గీయ సుష్మ స్వరాజ్ ని తెలంగాణ చిన్నమ్మ గా పిలుస్తారు, ఈ రోజు తేజస్వి సూర్య చేసిన వాక్యాలు తెలంగాణ కోసం ఉద్యమం చేసిన సుష్మాస్వరాజ్ ని అవమానించినట్టే అని తెలిపారు.బజప్త బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి, మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న 8 మంది ఎంపీ లు క్షమాపణ చెప్పియాలి లేదా తక్షణమే తెలంగాణ ఏర్పాటును అవమానించినందుకు బాధ్యతగా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు, స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన బిఆర్ఎస్ పార్టీ మనకు శ్రీరామ రక్ష, ఈ సారి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ కి తగిన బుద్ధి చెప్తారు, తెలంగాణ గడ్డ ఉద్యమాల అడ్డ ఎవడు పడితే వాడు ఇష్టం తెలంగాణ గురించి మాట్లాడితే సహించం అని ఆయన హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన కోర రాజశేఖర్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో గురువారం కటికే అబ్దుల్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన రాజశేఖర్ హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటి యజమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ ఇంటి కుటుంబ సభ్యులు సుఖశాంతులతో జీవించాలని, ఐశ్వర్యాలతో ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శీను, నిరంజన్ యాదవ్, నిరంజన్, నారాయణ, లక్ష్మణ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్య సేవలకు కొత్త దిశగా ఫైజర్

■ ఫార్మా మాతా శిశు ఆరోగ్య సేవలు

■ ఎంపీపీ పైల

జయభేరి, పరవాడ:



అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో మాతా శిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఫైజర్ ఫార్మా సి.ఎస్.ఆర్ ద్వారా మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ 1000 డేస్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. పరవాడ గ్రామంలోని డి.ఎఫ్.వై జన సేవత్ క్లినిక్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా సైట్ హెడ్ కట్టా రవి చందర్ , కంపెనీ యాజమాన్యం దుశ్శాలువ సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గర్భధారణ సమయంలో సరైన వైద్య సేవలు, పోషకాహారం, సమయానుకూల పరీక్షలు ఎంతో ముఖ్యమని, ఈ కేంద్రం ద్వారా గ్రామ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా "1000 రోజుల ప్రోగ్రామ్" అనేది తల్లి గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తి అయ్యే వరకు అత్యంత కీలకమైన దశగా భావిస్తారని, ఈ కాలంలో సరైన ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, టీకాలు, వైద్య సలహాలు అందించడం ద్వారా తల్లిబిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో అమలు కావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రముఖ ఔషధ సంస్థ ఫైజర్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద నిర్వహించబడగా డాక్టర్స్ ఫర్ యూ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేయబడుతోంది అని అన్నారు. ఈ మాతా-శిశు ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు ముందస్తు మరియు ప్రసవానంతర సేవలు, నవజాత శిశువులకు ప్రత్యేక సంరక్షణ, టీకాల మద్దతు, పోషకాహార సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందించబడనున్నాయి. అనంతరం వైద్యులు మాట్లాడుతూ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో మాతా-శిశు మరణాల రేటును తగ్గించడంలో ఇలాంటి కేంద్రాలు కీలకంగా మారుతాయని తెలిపారు. సమయానికి వైద్య పరీక్షలు, సరైన ఆహారం, టీకాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. కేంద్రం ప్రారంభంతో పరవాడ మండల ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులకు సమీపంలోనే నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ ఆరోగ్య రంగంలో ఒక కొత్త దిశగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. చివరగా, ఈ కేంద్రం విజయవంతంగా నడవడానికి ప్రజలు సహకరించాలని, అందరూ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రతినిధులు, సైట్ హెడ్ కట్టా రవి చందర్, పరవాడ మాజీ సర్పంచ్లు చుక్కా రాము నాయుడు, సిరిపురపు అప్పల నాయుడు పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వైద్య నిపుణులు డాక్టర్స్ ఫర్ యూ సంస్థ ప్రతినిధులు, మహిళలు, గర్భిణులు, ఆశ వర్కర్లు, పి.హెచ్.సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 16 :

చలివేంద్రాన్ని ఏర్పాటు అభినందనీయం అని గంగ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ట్రస్ట్ అడ్వైజర్ల సేర్ల అనిల్ ముఖ్య అతిథి ఏ భాస్కర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బిర్రు మల్లయ్య మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర వస్తువుల పంపిణీ, ఎండాకాలంలో అనేకచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సేర్ల అనిల్, ఏ భాస్కర్ రెడ్డిలు సన్మానించి అభివందించారు. ట్రస్టు రాబోవు కాలంలో ఈ ప్రాంతంలో గోశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు లింగ, పుట్ట మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 16 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన ఉడుత బాలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి బొత్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ ఇమ్మడి బాలరాజు, నాయకులు నక్కల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు

■ చైర్మన్ శిరీష కృష్ణారెడ్డి




జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 16:

అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మున్సిపల్ స్థాయి సభ ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు మరియు ప్రజలు హాజరయ్యారు. అనంతరం ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు చేయూత పెన్షన్, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, డ్వాక్రా మహిళలకు రుణాలు, స్త్రీ శక్తి క్యాంటీన్, వ్యవసాయ శాఖ తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు , మండల స్థాయి అధికారులు ప్రజలకు వివరించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా తుర్కపల్లి , లాల్ గడి మలక్ పేట్ లోని పలు వార్డుల్లో లో ఓల్టేజ్ సమస్య అధికంగా ఉందని , కౌన్సిల్ సభ్యులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మరియు వేసవి కాలంలో మంచినీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని, లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక విద్యుత్, మంచినీటి సమస్య పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ , వైస్ ఛైర్మన్ కన్ రెడ్డి మాలతి మాధవ్ రెడ్డి , కౌన్సిల్ సభ్యులు వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడ్ని కలిసిన ఎమ్మెల్యే

జయభేరి, దేవరకద్ర :

రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని గురువారం ఢిల్లీలో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం. సంపత్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మన్నే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు మార్కెట్ యార్డుకు సెలవు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం సెలవు ప్రకటించారు. అమావాస్య కావడంతో మార్కెట్ కు ఈ సెలవు ప్రకటించారు. కావున ఈ విషయాన్ని రైతులు, ఖరీదుదారులు, కమిషన్ ఏజెంట్లు, దడవాయులు, గుమాస్తాలు మరియు హమాలీలు, చాటకూలీలు గమనించాలని మార్కెట్ కార్యదర్శి కోరారు. ఈనెల 18న యధావిధిగా మార్కెట్ లో క్రయవిక్రయాలు జరుగుతాయని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

# జవహర్‌నగర్, అల్వాల్ పి.యస్ లను కుషాయిగూడ కోర్టులోకి చేర్చాలి

**పోర్ట్‌ఫోలియో జడ్జితో మల్కాజిగిరి బార్ అసోసియేషన్ సమావేశం.**

**జయభేరి, జవహర్‌నగర్ :**

జవహర్‌నగర్, అల్వాల్ పోలీస్ స్టేషన్‌లను కుషాయిగూడ కోర్టు పరిధిలోకి చేర్చాలని మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్తయ్య విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సోమవారం పోర్ట్‌ఫోలియో జడ్జి శ్రీ కె. లక్ష్మణ్ ను కలిసి పలు ముఖ్య సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధానంగా జవహర్‌నగర్, అల్వాల్ పోలీస్ స్టేషన్‌లను కుషాయిగూడ కోర్టు పరిధిలోకి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కోర్టు అవసరాల కోసం రెండు ఎకరాల భూమి మార్పిడి, కుషాయిగూడ కోర్టులో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయడం, నేరేడ్ మేట్‌లో కొత్త కోర్టు భవనం నిర్మాణాన్ని వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రస్తుతం అధికార పరిధిలో జవహర్‌నగర్ ప్రాంతం మాత్రమే ఎంఎండీసీ పరిధిలోకి వస్తుండగా, న్యాయపరమైన వ్యవహారాల కోసం మేడ్చల్ కోర్టుకు వెళ్లాల్సి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జవహర్‌నగర్ నుంచి మేడ్చల్ కోర్టు దూరం సుమారు 31 కిలోమీటర్లు పైనే కాగా, అల్వాల్ నుంచి 23 కిలోమీటర్లు పైనే ఉండటం వల్ల ప్రయాణం భారమవుతుందని వివరించారు.

అయితే కుషాయిగూడ కోర్టు ఈ రెండు పోలీస్ స్టేషన్‌లకు మరింత సమీపంలో 5 కిలోమిటర్ల లోపే ఉండటం వల్ల కేసులను కుషాయిగూడ కోర్టుకు మార్చడం ద్వారా ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు వివరమైన ప్రతిపాదనలు సమర్పించడంతో పాటు వ్యక్తిగతంగా వివరించినట్లు చెప్పారు. కుషాయిగూడ కోర్టులో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఈ సమస్యకు త్వరిత గతిన పరిష్కారం చూపేందుకు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని జవహర్‌నగర్ మరియు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లను కుషాయిగూడ కోర్టు పరిధిలోకి తక్షణం చేర్చేలా ప్రభుత్వం అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని మల్కాజిగిరి బార్ అసోసియేషన్ తరపున రత్తయ్య విజ్ఞప్తి చేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్ఎన్, నరేందర్, నరేష్, శోభా రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.





## మండల పరిధిలో పలు గ్రామాల్లో రేపు విద్యుత్ అంతరాయం

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో శనివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ విద్యుత్ పనుల నిర్వహణలో భాగంగా వాడచీపురుపల్లి సబ్స్టేషన్ పరిధిలో వాడ చీపురుపల్లి,తిక్కవానిపాలెం, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, దోసూరు పంచాయతీలు మరియు సంబంధిత గ్రామాలకు అలాగే ధర్మారాయుడుపేట ఫీడర్ పరిధి రావాడ పంచాయతీలో గల అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు.పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈఈ మురళీకృష్ణ కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం



**జయభేరి, పరవాడ:**

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేశపాత్రునిపాలెం రోడ్డుపై గురువారం పోలీస్ శాఖ వాహనాల తనిఖీలు విస్తృతంగా నిర్వహించబడినవి. రోడ్డు భద్రతను పెంపొందించడం మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారు మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి వారికి జరిమానాలు విధించడమైనది. అదే సమయంలో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ప్రాముఖ్యత, లైసెన్స్ తప్పనిసరి అంశాలపై పోలీస్శాఖ అవగాహన కల్పించారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , వాహనం నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి అని సూచించారు. రోడ్డు భద్రతపై తనిఖీలు పరవాడ పరిసర పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం విస్తృతంగా కొనసాగించబడతాయని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు.

## సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తిపై గొర్లివానిపాలెంలో అవగాహన



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం గొర్లివానిపాలెంలో ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో బుధవారం పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన నిర్వహించారు. ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ ఏఈ పైలా శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోలార్ రూఫ్ టాప్ ద్వారా పొందే ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ పథకం కేవలం విద్యుత్ ఆదా చేయడమే కాకుండా, సామాన్యుడిని విద్యుత్ ఉత్పత్తిదారుడిగా మార్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు.1 కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు,3 కిలోవాట్లకు పైబడితే గరిష్టంగా రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు.దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గి, దీర్ఘకాలికంగా ఉచిత విద్యుత్ పొందే అవకాశం కలుగుతుందని,ఇంటిపైనే ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రిడ్‌పై ఆధారపడటం తగ్గి, విద్యుత్ బిల్లుల భారం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగి, పునరుత్పాదక ఇంధనం వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని,ఆసక్తి గల వారు పరవాడ ఏపీఈపీడీసీఎల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ గొర్లి ఎరుకనాయుడు,సిబ్బంది నాని,జె శ్రీను,లోకేష్, పి శ్రీను, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం రాత్రి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో మంత్రులు, ఎంపీలు, సహకార ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

## పిల్లల పోషణ పక్వాడపై అవగాహన

**జయభేరి, పరవాడ:**



8వ పోషణ పక్వాడ ఏప్రిల్ 9 నుంచి 23 లో భాగంగా పరవాడ 1 మరియు పరవాడ 4 అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ శ్యామల కుమారి ఆధ్వర్యంలో గురువారం గర్భవతులు,బాలింతలకు మరియు 0 నుండి 3 సంవత్సరాలు పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లల్లో 80 శాతం మెదడు అభివృద్ధి రెండు సంవత్సరాలలోపు జరుగుతుందని పిల్లలను సెల్ ఫోన్లుకు దూరంగా ఉంచాలని పిల్లలకు బొమ్మలు పుస్తకాలు, కథల పుస్తకాలు చూపిస్తూ కుటుంబంలో ఉన్న పెద్దవాళ్లు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యలు పిల్లలకు కబుర్లు చెప్పాలని అలాగే తండ్రులు కూడా పిల్లలతో కబుర్లు చెబుతూ వారి యొక్క మెదడు అభివృద్ధి తోడ్పడాలని అలాగే గర్భవతి గర్భం దాల్చిన దగ్గరనుంచి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు 80 శాతం మెదడు మెదడు అభివృద్ధి చెందుతుంది కనుక గర్భవతులు, బాలింతలు సెల్ ఫోన్లు చూస్తూ టీవీలు చూస్తూ భోజనం చేయటం గాని పిల్లలకు పాలు ఇవ్వటం గాని చేయకూడదని ఆ సమయంలో జ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను చదువుతూ ఉన్నట్లయితే బిడ్డ తాలూకా మెదడు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని తెలియజేశారు. అలాగే బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని తెలియజేశారు అంతేకాకుండా పిల్లలకు చిప్స్ ప్యాకెట్లు ఇవ్వకూడదని ఇంట్లో తయారు చేసింది మాత్రమే పెట్టాలని, సాల్ట్ షుగర్ ఆయిల్ వాడకం తగ్గించాలని తెలియజేశారు అంగన్వాడీ కార్యకర్తలు అరుణ, సత్యవతి పాల్గొన్నారు.



## రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 16 :**

తుర్కపల్లి మండల రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో మన పక్క మండలాల్లో కొన్ని దొంగతనాలు జరుగుతున్నాయని అటువంటి నేరస్తులు మన మండల పరిధిలో కూడా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల గత సంవత్సరంలో చేసిన విధంగానే రాత్రి భద్రత వాలంటీర్లు అందరూ స్వచ్ఛంద రక్షణ బృందాలుగా ఏర్పడి అటువంటి నేరాలను నివారించడానికి అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని అన్నారు రాత్రి వేళల్లో ఆరుబయట దాబాలపై నిద్రించేటప్పుడు విలువైన ఆభరణాలు ధరించకూడదని అన్నారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని శాంతిభద్రతలను కాపాడుటలోనూ మన మండలంలోని గ్రామాల భద్రత విషయంలో గ్రామ యువత ముందుకు వచ్చి గ్రూపులుగా ఏర్పడి రాత్రి వేళల్లో పహారా ఉంటూ పోలీసులకు మీ సహాయము మద్దతు అందజేయాలని కోరారు.


## పేరూర్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలు

**హాజరుకానున్న దాదాపు 250 ఉపాధ్యాయులు, 1500 విద్యార్థులు**

**పాఠశాల పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో కార్యక్రమం**

**హాజరు కానున్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్**

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామంలో పాఠశాల ప్రారంభించి గత ఏడాదితో 75 వసంతాలు నిండాయి. దీంతో ఈనెల 19న పాఠశాల వజ్రోత్సవ వేడుకలను పాఠశాల పూర్వ విద్యార్థులు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు 1950 నుండి 2025 వరకు పాఠశాలలో చదివిన విద్యార్థులు, విద్యను బోధించిన ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. ఈ వేడుకలకు దాదాపు 250 ఉపాధ్యాయులతో పాటు 1500 విద్యార్థులు హాజరవుతున్నట్లు అంచనా వేశారు.

పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి వచ్చిన వారికి భోజన వసతి కూడా కల్పిస్తున్నారు. ఆరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. అలాగే రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

దాదాపు రెండు నెలల నుండి పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి దేవరకద్ర మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించాలని అనుకోవడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమానికి పాఠశాలలో చదివిన విద్యార్థులతో పాటు విద్యను బోధించిన ఉపాధ్యాయులు, ఆహుతులు అందరు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కోరారు.

## పేరూర్ పాఠశాల వజ్రోత్సవ వేడుక పోస్టర్ విడుదల

**హాజరైన సర్పంచ్ కొత్త శృతి అరవింద్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు**



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండలం పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ కొత్త శృతి అరవింద్ రెడ్డి చేతుల మీదుగా ఈ వజ్రోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు ఆర్.సి శ్రీనివాస్ సాగర్, ఆల నరేందర్ రెడ్డి, జి.రవి సాగర్, ఆర్.సురేష్, ఆర్.బి సతీష్, జి. సత్యం సాగర్, వాకిటి తిరుమలేష్, జే.రమేష్, ఏం.ఎస్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 18 నుండి దేవరకద్రలో నియోజకవర్గ స్థాయి ప్రధానమంత్రి ఖేల్ సంసద్

**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి**

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో ఈనెల 18,19 తేదీలలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ప్రధానమంత్రి ఖేల్ సంసద్ నియోజకవర్గ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కావున అన్ని మండలాలలో గెలిచిన విజేతలు ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఆరోజు ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవరకద్ర బాలుర మైదానంలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలకు డ్రా నిర్వహిస్తామన్నారు. కావున అన్ని మండలాల పిఈటిలు దేవరకద్రలో జరిగే ఈ రెండు రోజులు కార్యక్రమానికి హాజరుకావాలని ప్రశాంత్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో గెలిచినవారు పార్లమెంట్ స్థాయిలో ఆడే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్, పార్లమెంట్ స్థాయిలో గెలిచిన వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఉంటాయని ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## శ్రీహరికి వైద్య పరీక్షలు

**జయభేరి, కుప్పం :**

వైసీపీ సైబర్ సెల్ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని పోలీసులు కుప్పం పోలీస్ స్టేషన్ నుంచి వైద్య పరీక్షలకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించి తిరిగి కుప్పం పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారు. తరువాత కుప్పం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరు పరచారు. బుధవారం నాడు తాడేపల్లి 8 గంటలకు పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# 16 ఏళ్లుగా న్యాయ పోరాటం..



మద్రాస్ హై కోర్టులో నటి తమన్నా భాటియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఒక ప్రైవేట్ సోప్ కంపెనీపై ఆమె దాఖలు చేసిన రూ. 1 కోటి పరిహారం పిటిషన్‌ను న్యాయ స్థానం కొట్టివేసింది. ఈ కేసు దాదాపు 16 ఏళ్ల క్రితం నాటిది. 2008 అక్టోబర్‌లో తమన్నా ఓ సోప్స్ కంపెనీతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం ఒక ఏడాది పాటు (అక్టోబర్ 2009 వరకు) ఆ సంస్థ ఉత్పత్తులకు ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాలి. అయితే, ఒప్పందం ముగిసిన తర్వాత కూడా సదరు కంపెనీ తన ఫోటోలను ప్రకటనల్లో, సోప్ ప్యాకింగ్‌లపై వాడుతోందని తమన్నా ఆరోపించారు. 2010, 2011 కాలంలో తన అనుమతి లేకుండా చిత్రాలను వాడటం వల్ల తన వృత్తిపరమైన అవకాశాలు దెబ్బ తిన్నాయని, మార్కెట్ విలువ తగ్గిందని ఆమె వాదించారు. దీనికిగానూ రూ. 1 కోటి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆమె కోర్టును ఆశ్రయించారు. తొలుత ఈ కేసును విచారించిన సింగిల్ జడ్జి బెంచ్, తమన్నా సమర్పించిన సాక్ష్యాధారాలు సరిగ్గా లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిపై ఆమె మద్రాస్ హైకోర్టులోని డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేశారు. ఏప్రిల్ 16, 2026న ఈ అప్పీలుపై విచారణ చేపట్టిన జస్టిస్ పి. వేల్మురుగన్, జస్టిస్ కె. గోవిందరాజన్ తిలకవతిలతో కూడిన ధర్మాసనం పలు అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది.



## మహేశ్ బాబు సోదరుడి కుమారుడి సినిమా..

ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రాబోతున్నాడు. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, దివంగత నటుడు రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నాడు. అతను నటిస్తోన్న మొదటి సినిమా 'శ్రీనివాస మంగాపురం'. ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 'శ్రీనివాస మంగాపురం' పుణ్య క్షేత్రం నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ ఇంటెన్స్ డ్రామాలో బాలీవుడ్ హీరోయిన్ రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగులో ఆమెకు ఇదే మొదటి సినిమా. ఓ వైపు నటిగానే కాకుండా గాయనిగానూ సత్తా చాటుతోందీ అందాల తార. అజాద్ సినిమా లోని ఉయ్ అమ్మ' అనే పాటతో బాగా పాపులర్ అయింది రషా తడానీ. ఇప్పుడు శ్రీనివాస మంగాపురం సినిమాతో తెలుగు ఆడియెన్స్ కు పరిచయం కానుందీ అందాల తా. అన్నట్లు ఈ బ్యూటీ మరెవరో కాదు ఒకప్పుడు బాలీవుడ్ ను ఏలిన స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కూతురు. హిందీలో వందలాది చిత్రాల్లో నటించిన రవీనా తెలుగు ఆడియెన్స్ కు కూడా పరిచయమే. బంగారు బుల్లోడు సినిమాలో బాలకృష్ణ తో కలిసి నటించిందీ అందాల తార. అలాగే రథ సారథి, ఆకాశ వీధిలో, పాండవులు పాండవులు తుమ్మెద సినిమాల్లోనూ కనిపించిందీ రవీనా. ఇక ఆ మధ్యన కేజీఎఫ్ 2 సినిమాలోనూ ఓ కీలక పాత్ర పోషించి పాన్ ఇండియా ఫేమస్ అయిపోయిందీ ముద్దుగుమ్మ. ఇక రవీనా అడుగుజాడల్లోనే నడుస్తోంది ఆమె కూతురు రషా తడానీ. ఇప్పటికే బాలీవుడ్ లో సత్తా చాటిన రషా శ్రీనివాస మంగాపురంతో తెలుగు ఆడియెన్స్ ను పలకరిస్తోంది. ఇందులో ఆమె మంగా అనే పాత్రలో నటిస్తోంది. బుధవారం (ఏప్రిల్ 15) రిలీజైన ఈ సినిమా టీజర్ లో చాలా అందంగా కనిపించింది రవీనా కూతురు. దీంతో ఇప్పుడీ ముద్దుగుమ్మ పేరు తెగ వినిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక సినిమా విషయానికి వస్తే.. ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. అలాగే నరేష్, అజయ్ తదితరులు వివిధ పాత్రల్లో కనిపించను న్నారు. అగ్ర నిర్మాత అశ్విని దత్ సమర్పిస్తోన్న ఈ చిత్రాన్ని పి కిరణ్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఎన్టీఆర్, త్రివిక్రమ్ షణ్ముఖుడు?



షణ్ముఖ పురాణంలోని కీలకఘట్టం ఆధారంగా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ పౌరాణిక స్క్రిప్ట్‌ని సిద్ధం చేసుకున్నారు. పానిండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించాలనేది ఆయన ఉద్దేశ్యం. ఆ కథను ముందు అల్లు అర్జున్‌కి వినిపించారు. ఆ తర్వాత కొన్ని నాటకీయ పరిణామాల మధ్య ఈ స్క్రిప్ట్ ఎన్టీఆర్ దగ్గరకొచ్చింది. మళ్లీ ఇది బన్నీ దగ్గరకెళ్లిందంటూ వార్తలొచ్చాయి. అయితే.. తాజాగా సమాచారం ప్రకారం ఈ సినిమాకు ఎన్టీఆరే కథానాయకుడని తెలుస్తున్నది. ఈ భారీ పానిండియా పౌరాణిక చిత్రాన్ని నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తారు. ఈ విషయాన్ని మీడియా సాక్షిగా గతంలోనే చెప్పారాయన. ఇందులో కుమారస్వామిగా తారక్ కనిపిస్తాడని తెలుస్తున్నది. ఇదిలావుంటే.. ఇటీవలే నిర్మాత సూర్యదేవర నాగవంశీ 'షణ్ముఖుడు' అనే టైటిల్‌ని రిజిస్టర్ చేయించారు. ఇది తారక్ సినిమా కోసమే అని ఫిల్మ్ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. తారక్ పుట్టిన రోజైన మే 20న ఈ సినిమాకు సంబంధించిన తొలి అప్‌డేట్‌ని మేకర్స్ విడుదల చేయనున్నట్టు సమాచారం.

## నా జీవితంలో నాన్నే రియల్ హీరో..



మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ల మధ్య ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వెండితెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ వీరిద్దరూ తండ్రీకొడుకులుగా అందరికీ ఆదర్శంగా నిలుస్తుంటారు. తాజాగా ఎస్క్వైర్ ఇండియా కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన తండ్రి చిరంజీవి గురించి రామ్ చరణ్ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ మాట్లాడుతూ, తన జీవితంలో నిజమైన హీరో తన తండ్రి చిరంజీవి అని గర్వంగా చెప్పుకున్నారు. "నాన్న వారసత్వాన్ని మేము చాలా సులభంగానే అందిపుచ్చుకున్నాం. ఎంత స్టార్‌డమ్ ఉన్నా ఇంటి దగ్గర మాత్రం ఆయన అందరి తండ్రుల్లాగే చాలా సింపుల్‌గా ఉండేవారు. అదే ఆయనలో నాకు నచ్చే అత్యంత ప్రత్యేకమైన విషయం" అని చరణ్ తెలిపారు.

సినిమాల కోసం చిరంజీవి పడే కష్టాన్ని చరణ్ గుర్తు చేసుకున్నారు. షూటింగ్స్ సమయంలో రోజుకు కేవలం నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, పని పట్ల ఆయనకు ఉన్న అంకితభావం తనకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఇంత బిజీ షెడ్యూల్‌లో కూడా ఆయన కుటుంబాన్ని ఎప్పుడూ విస్మరించలేదని, వరుస షూటింగ్స్ నుండి మూడు రోజులు విరామం దొరికినా, ఆ సమయాన్ని పూర్తిగా కుటుంబ సభ్యులతో గడపడానికి కేటాయించేవారని వెల్లడించారు. పనిని, కుటుంబాన్ని ఎలా సమన్వయం చేసుకోవాలో (WorkLife Balance) తన తండ్రిని చూసే నేర్చుకున్నానని, ఇప్పుడు తాను కూడా అదే బాటలో నడుస్తున్నానని రామ్ చరణ్ స్పష్టం చేశారు. మెగాస్టార్‌గా కోట్ల మంది అభిమానాన్ని సంపాదించుకున్నా, వ్యక్తిగత జీవితంలో ఒక సామాన్యుడిగా ఉండటం చిరంజీవి గొప్పతనమని ఆయన అన్నారు. "ఈ ప్రపంచం ఎప్పుడూ విమర్శలు, నెగెటివిటీ, కొన్నిసార్లు అవహేళన చేయడానికి సిద్ధంగా ఉంటుంది' అని నాన్న చెబుతూ ఉంటారు. ఆత్మగౌరవం, మన ఆలోచనాధోరణి, నమ్మిన దానికి కట్టుబడి ఉండే తత్వం మనల్ని దృఢంగా ఉండేలా చేస్తాయి. మనపై మనకు నమ్మకం ఉంటే, ఎవరూ మనల్ని ఏమీ చేయలేరు" అని చరణ్ అన్నారు. ప్రస్తుతం చరణ్ పెద్ది చిత్రంలో నటిస్తున్నారు. ఏప్రిల్ 30న విడుదల కావాల్సిన ఈ మూవీ వాయిదా పడింది.

## ఇండస్ట్రీలో అందాల అప్సరస..



ఈ అమ్మాయి 15 ఏళ్ల వయసులో 'కార్యస్థాన్' చిత్రంలో దిలీప్ సోదరిగా సినీ రంగ ప్రవేశం చేసింది. ఆ సమయంలో కాక్షి 10వ తరగతి చదువుతోంది. ఆ తర్వాత రెండేళ్ల పాటు ఆమె ఏ సినిమాల్లోనూ నటించలేదు. తన రెండవ కెరీర్‌ను తమిళ చిత్రాలతో ప్రారంభించింది. త్వరలోనే ఆమె తమిళంలో ఒక ప్రముఖ కథానాయికగా మారింది. మలయాళీలు కూడా మొదట్లో ఆమెను తమిళనాడులో పుట్టి పెరిగిన కథానాయికగానే చూశారు. కానీ ఈ నటి అచ్చమైన మలయాళీ. ఆమెది కాసరగోడ్. ఆమె గాయనిగా, నర్తకిగా కూడా మంచి పేరు సంపాదించుకుంది. ఈ నటి ఇప్పటికే తమిళ, మలయాళ భాషల్లో సుమారు 25 చిత్రాలలో నటించింది. ఆమె మరెవరో కాదు.. మహిమా నంబియార్. మహిమ 'తమిళ సాతై' (2012) చిత్రంతో తమిళంలో అడుగుపెట్టింది. మహిమ 'ఎనమో నడుకుడు', 'మోసకుట్టి', 'పురవి 150 సిసి', 'అగతినై' వంటి చిత్రాల్లో నటించింది. ఈ మధ్యలో మహిమ 'మాస్టర్‌పీస్,' 'మధుర రాజా,' 'వలట్టి' వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించింది. ముత్తయ్య మురళీధరన్ బయోపిక్‌లో మహిమ ముత్తయ్య భార్య పాత్రను కూడా పోషించింది. 'చంద్రముఖి 2'లో మహిమ లారెన్స్‌కు జోడీగా కూడా నటిస్తోంది. విజయ్ ఆంటోనీ 'రిథమ్', ఎం. శరవణన్ 'నాద్' చిత్రాలలో కూడా మహిమ మెరిసింది. మలయాళంలో గుర్తింపు పొందిన మహిమ చిత్రాలలో RDX, జై గణేష్, లిటిల్ హార్ట్స్, బ్రోమాన్స్ ఉన్నాయి. మహిమకు జంతువులంటే చాలా ఇష్టం. మహిమ దగ్గర రెండు రాట్‌వీలర్‌లు, 13 పిల్లులు కూడా ఉన్నాయి. ఆమె అసలు పేరు గోపికా పాలట్ చిరక్కరవీట్టిల్. ఆమె 1994 డిసెంబర్ 21న కేరళలోని కాసరగోడ్‌లో జన్మించింది. ఆమె ఇంగ్లీష్ లిటరేచర్‌లో బి.ఎ (BA) పూర్తి చేసింది. 'మగముని' చిత్రంలోని నటనకు గానూ ఆమె టొరంటో తమిళ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో "ఉత్తమ సహాయ నటి" అవార్డును అందుకుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**